News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :186 | ఖమ్మం | బుధవారం, ఆగస్టు 12, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రక్తమోడిన రహదారులు

## సంగారెడ్డిలో రెండు ఘోర ప్రమాదాల్లో 9మంది దుర్మరణం

- ఆటోను ఢీకొట్టిన ట్యాంకర్.. ఏడుగురు కూలీలు మృతి.. ▪ ఐదుగురికి గాయాలు
- వెంకటాపూర్ కూడలి వద్ద మరో ప్రమాదం.. ఇద్దరు మృతి

.. వివరాలు 2లో





# 'చేయూత' పింఛన్లకు దరఖాస్తులు

3

ఆగస్టు 31 వరకు దరఖాస్తుల స్వీకరణ

అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు లేదు



# ఖేలో ఇండియాలో సత్తా చాటాలి

- డిసెంబరులో యువ క్రీడా సంబరం
- 20 క్రీడాంశాల్లో జాతీయ స్థాయి పోటీలు

## స్టేడియాల ఆధునికీకరణకు అవసరమైన నిధులు

## ప్రారంభ, ముగింపు వేడుకలకు క్రీడా, సినీ ప్రముఖులు

## ఏర్పాట్లపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆతిథ్యమివ్వనున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026' పోటీలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 ఏర్పాట్లు, నిర్వహణపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది క్రీడాకారులు పాల్గొనే ఈ పోటీల కోసం అవసరమైన మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. డిసెంబరులో ఈ పోటీలను వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. హైదరాబాద్‌లోని క్రీడా ప్రాంగణాల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని శాశ్వత ప్రాతిపదికన అంతర్జాతీయ స్థాయికి సరిపోయేలా అభివృద్ధి చేయాలని, ఇందుకు అవసరమైన నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

- హైదరాబాద్, ఆగస్టు 11

# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి



- పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి
- మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.

2

# గ్లోబల్ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు

- అంతర్జాతీయ దృష్టి ఆకర్షించేలా సమ్మిట్
- అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

# పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

4




- లోక్‌సభలో విపక్ష ఎంపీల ఆందోళన
- సభను వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా

# కొలంబియాను కుదిపేసిన భూకంపం

- 7.4 తీవ్రతతో పెను ప్రకంపనలు
- 132కు చేరిన మృతుల సంఖ్య..
- 570 మందికి గాయాలు
- పలు నగరాల్లో భవనాలు నేలమట్టం..
- విమాన సేవలకు అంతరాయం

4



# మన్మోహన్ ప్రభావశీలి

- కోల్‌స్కామ్‌లో క్లీన్‌చిట్‌పై సోనియా కీలక వ్యాఖ్యలు
- మోడీ ఇకనైనా తనను తాను క్షమించుకోవాలంటూ చురక

4






# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం

- త్వరలోనే బండారం బయటపెడతాం
- సీఎం సోదరులంతా పెద్దపెద్ద కంపెనీ ఓనర్లు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

3

# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

- 15న సంగారెడ్డి నుంచి రేషన్ కార్డుల పంపిణీ
- సీఎం చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో కార్యక్రమాలు
- ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం
- ఏర్పాట్లలో ఎక్కడా లోటు ఉండొద్దు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

3





# ఆ సంస్థతో సీఎం సోదరుడికి సంబంధం లేదు

- నిబంధనల మేరకే సంస్థకు భూ కేటాయింపులు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

3

# 22ఏ భూములపై ఆందోళన వద్దు

- చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం
- దరఖాస్తుల పరిష్కారం యుద్ధప్రాతిపదికన చేపట్టాలి
- 14లోగా అన్ని పత్రాలు ఆన్‌లైన్‌లోకి
- సబ్ రిజిస్ట్రార్ల విచక్షణాధికారాలకు చెక్
- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ ప్రసక్తే లేదు
- మంత్రి పొంగులేటి స్పష్టీకరణ

3





# గల్లంతైన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది

## నటుడు ప్రకాశ్ రాజ్ సెల్ఫీ వీడియో

**బెంగళూరు, ఆగస్ట్ 11:** బెంగళూర్‌లో గల్లంతైన 65 లక్షల ఓట్లలో తనది కూడా ఉందని నటుడు ప్రకాశ్ రాజ్ తెలిపారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో ఓ సెల్ఫీ వీడియోను పంచుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణపై మాట్లాడారు. సర్' తర్వాత బెంగళూరు నియోజకవర్గంలో తొలగించిన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది. ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తోంది. నేను ఈ నియోజకవర్గంలోనే పుట్టాను. ఇక్కడే నివసించాను. చదువంతా ఇక్కడే పూర్తయింది. నటన నేర్చుకుంది కూడా ఇక్కడే. అన్నిటికంటే ముఖ్యంగా.. నేను ఈ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా కూడా పోటీ చేశాను. అయినా నా ఓటును తొలగించారని ఆ వీడియోలో చెప్పారు. మళ్లీ ఓటర్ కార్డు పొందడానికి ఏ డాక్యుమెంట్లు అడుగుతారో అని వ్యంగ్యంగా అన్నారు. తాను అన్నిటికీ సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'మీకు ఓటు వేయని వారిని తొలగించే అధికారం మీకు ఉండొచ్చు. కానీ మిమ్మల్ని అధికారం నుంచి దింపకుండా మమ్మల్ని ఆపగలరా?' అని గేమ్ ఆన్ అంటూ ప్రశ్నించారు. ఇక ప్రకాశ్ రాజ్‌కు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో సహా నాలుగు రాష్ట్రాల్లో ఓటరు కార్డులు ఉన్నాయనే ఆరోపణలపై ఇటీవల బెంగళూరులో కేసు నమోదైంది. నోటీసులకు స్పందించకపోవడంతో ఆయనపై నాన్-బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేశారు. ఈ కేసులో జులైలో బెంగళూరు కోర్టు ముందు ప్రకాశ్ రాజ్ హాజరుకాగా.. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

# మండలస్థాయి ప్రజావాణి నిర్వహణ

## జీవో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనుంది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్-4 ద్వారా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజావాణిపై ఎంపీడీవోలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది. ఆగస్టు 13వ తేదీన ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికి శిక్షణ ఇవ్వనుంది. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది. మండల నోడల్ అధికారులైన ఎంపీడీవోలు తప్పనిసరిగా ఈ శిక్షణకు హాజరు కావాలని తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

# లాఠీచార్జ్ సమర్థనీయమే

## పరిస్థితిని అదుపు చేసేందుకు తప్పదు

## సమర్థించుకున్న జార్ఖండ్ రాష్ట్ర పోలీస్ విభాగం

**రాంచీ, ఆగస్ట్ 11:** రాంచీలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైన విద్యార్థుల ర్యాలీకి అడ్డంకులు సృష్టించిన వారి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అయితే, అసెంబ్లీ వైపు పెద్ద సంఖ్యలో వస్తున్న విద్యార్థులను అదుపు చేసేందుకు పరిమితస్థాయిలో బలప్రయోగాన్ని రాష్ట్ర పోలీసు వర్గాలు సమర్థించుకున్నాయి. ర్యాలీ సందర్భంగా పోలీసులు వాటర్ క్యానన్, భాష్పవాయువును ప్రయోగించారు. లాఠీచార్జ్ కూడా జరిగింది. రోడ్డు క్లియర్ చేయాలని పదే పదే అభ్యర్థించినా నిరసన కారులు పట్టించుకోలేదని పోలీసు వర్గాలు తెలిపాయి. కొందరు బ్యారికేడ్లను ధ్వంసం చేశారని, వాహనాలను అడ్డుకున్నారని ఆరోపించాయి. మరోవైపు, ఎలాంటి హెచ్చరికలు లేకుండానే పోలీసులు బలప్రయోగానికి దిగారని విద్యార్థులు ఆరోపించారు. లాఠీ చార్జ్ సందర్భంగా కనీసం 100 మందికిపైగా విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేశారని ఓ యువకుడు ఆరోపించారు. పరస్పర ఆరోపణల నేపథ్యంలో ర్యాలీకి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. అడ్డంకులు సృష్టించిన వారు ఎవరో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటి నిరసనల్లో 14 మంది పోలీసులకు గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ఒకరికి తీవ్ర గాయమైందని అన్నారు. అయితే, పరిస్థితిని అదుపు చేసేందుకు వీలైనంత పరిమితిస్థాయిలోనే బలప్రయోగం చేశామని రాంచీ ఎస్ఎస్‌పీ రాకేశ్ రంజన్ చెప్పారు.

# ఎయిడ్స్ రహిత రాష్ట్రం లక్ష్యం

## నేడు హైదరాబాద్‌లో అవగాహనా ర్యాలీ

## వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** ఎయిడ్స్ రహిత తెలంగాణ తమ లక్ష్యమని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. హెచ్ఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హెచ్ఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించ కుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచ్ఐవీ పాజిటివ్' నినాదంతో అవగాహన కల్పించ నున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# ఖేలో ఇండియాలో తెలంగాణ సత్తా చాటాలి

- డిసెంబరులో యువ క్రీడా సంబరం
- 20 క్రీడాంశాల్లో జాతీయ స్థాయి పోటీలు
- స్టేడియాల ఆధునికీకరణకు నిధులు
- ప్రారంభ, ముగింపు వేడుకలకు క్రీడా, సినీ ప్రముఖులు
- అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం



**హైదరాబాద్, ఆగస్టు 12** తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించే స్థాయిలో ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఏర్పాట్లు, నిర్వహణపై క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబరులో పోటీల నిర్వహణకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు తరలిరానున్న నేపథ్యంలో వారికి అవసరమైన మౌలిక వసతులు, వసతి, రవాణాతో పాటు ఇతర సౌకర్యాల విషయంలో ఎక్కడా లోటు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆయా విభాగాల వారీగా అధికారులకు బాధ్యతలు అప్పగించి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

### శాశ్వత ప్రాతిపదికన స్టేడియాల అభివృద్ధి

హైదరాబాద్‌లోని స్టేడియాల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు అనుగుణంగా వాటిని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఖేలో ఇండియా పోటీల కోసం చేపట్టే అభివృద్ధి పనులు భవిష్యత్తులోనూ రాష్ట్ర క్రీడాకారులకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో మొత్తం 20 క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నందున ఒక్కో క్రీడకు అనువైన వేదికలను ముందుగానే గుర్తించాలని చెప్పారు. ఆయా వేదికల్లో అవసరమైన సదుపాయాలు, క్రీడా పరికరాలు, ప్రేక్షకుల సౌకర్యాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

### వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ

ప్రారంభోత్సవం, ముగింపు వేడుకలను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ముఖ్య అతిథులతో పాటు ప్రముఖ క్రీడాకారులు, సినీ ప్రముఖులను భాగస్వాములను చేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించాలన్నారు. తెలంగాణకు చెందిన అర్జున అవార్డు గ్రహీతలు, తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు సభ్యులు, ఒలింపిక్ సంఘం ప్రతినిధులు, జాతీయ స్థాయి క్రీడా ప్రముఖులను కూడా భాగస్వాములను చేయాలని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధి, పోటీల నిర్వహణ, క్రీడాకారులు, అతిథులకు వసతి, రవాణా తదితర అంశాల్లో స్పష్టమైన పని విభజన చేసుకుని అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తెలంగాణ క్రీడా సామర్థ్యాన్ని దేశానికి చాటిచెప్పేలా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ ఎ. సోనీబాల దేవి తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

- పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి
- మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్, ఆగస్ట్ 11:** హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

## యంగ్ ఇండియా స్కూల్స్ లక్ష్యం

## ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నా యని సీఎం వెల్లడించారు. 'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా.. తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు

## అంతర్జాతీయ దృష్టి ఆకర్షించేలా సమ్మిట్

## అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్, ఆగస్ట్ 11:** తెలంగాణలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేలా డిసెంబర్‌లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యాపార రంగంలోని వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్‌లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఏడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రక్తమోడిన రహదారులు



- సంగారెడ్డిలో రెండు ఘోర ప్రమాదాల్లో 9 మంది దుర్మరణం
- ఆటోను ఢీకొట్టిన ట్యాంకర్.. ఏడుగురు కూలీలు మృతి
- మరో ఐదుగురికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు
- వెంకటాపూర్ కూడలి వద్ద మరో ప్రమాదం.. ఇద్దరు మృతి

**సంగారెడ్డి, ఆగస్టు 11:** సంగారెడ్డి జిల్లాలో మంగళవారం జరిగిన రెండు వేర్వేరు ఘోర రోడ్డు ప్రమాదాలు తొమ్మిది మంది ప్రాణాలను బలిగొన్నాయి. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో ఏడుగురు దుర్మరణం చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో జరిగిన మరో ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఒకే జిల్లాలో రెండు ప్రమాదాల్లో తొమ్మిది మంది మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలు ప్రతిరోజూ కూలి పనుల కోసం జహీరాబాద్ పరిసర ప్రాంతాలకు వస్తుంటారు. ఎప్పటిలాగే మంగళవారం కూడా హుమనాబాద్ నుంచి జహీరాబాద్‌కు ఆటోలో బయలుదేరారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. జహీరాబాద్ మండలం సత్వార్ వద్దకు చేరుకున్న సమయంలో హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ఆటోను ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఏడుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులంతా బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు.

### డివైడర్ దాటి దూసుకెళ్లిన కారు

ఈ విషాదం నుంచి తేరుకోకముందే జిల్లాలో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలోని 65వ నంబరు జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను దాటి అవతలి వైపునకు ఎగిరిపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం ధాటికి నాలుగు వాహనాలు ధ్వంసమైనట్లు సమాచారం. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఒకే రోజు రెండు ఘోర ప్రమాదాల్లో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడంతో సంగారెడ్డి జిల్లాలో విషాదఛాయలు అలుముకున్నాయి.




# మృతుల కుటుంబాలకు సీఎం సంతాపం

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 12:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షతగాత్రుల చికిత్స విషయంలో ఎలాంటి లోటు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మోటార్ల వైర్లపై దొంగల కన్ను!

- వరుస చోరీలతో ఆరికాయలపాడు రైతుల్లో ఆందోళన
- పొలాల వద్దే కోత.. స్థానికుల ప్రమేయంపై అనుమానాలు




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 11 2026:** ఏన్కూర్ మండలం ఆరికాయలపాడు గ్రామ సమీపంలోని ఏటి పరివాహక ప్రాంతంలో పంట పొలాలకు సాగునీరు అందించే మోటార్ల విద్యుత్ వైర్లు వరుసగా చోరీకి గురవుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు రాత్రివేళ పొలాల వద్దకు చేరుకుని మోటార్లకు సంబంధించిన విద్యుత్ వైర్లను కట్ చేసి తీసుకెళ్తున్నట్లు రైతులు చెబుతున్నారు.
ఇటీవల జరిగిన చోరీతోపాటు గతంలోనూ ఇదే ప్రాంతంలో రెండు, మూడు సార్లు మోటార్ల వైర్లు చోరీకి గురైనట్లు రైతులు పేర్కొంటున్నారు. దీంతో ఈ ఘటనలు యాదృచ్ఛికంగా జరుగుతున్నాయా.. లేక మోటార్లను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు చోరీలకు పాల్పడుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
వైర్లను కట్ చేసి తీసుకెళ్లడం వెనుక స్థానికులకు సంబంధం ఉందా? లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చి చోరీలకు పాల్పడుతున్నారా? అనే చర్చ రైతుల్లో సాగుతోంది. చోరీ చేసిన విద్యుత్ వైర్లను బయట విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.
వరుస చోరీల కారణంగా మోటార్లపై ఆధారపడి పంటలకు సాగునీరు అందిస్తున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కసారి వైర్లు చోరీకి గురైతే వాటిని తిరిగి ఏర్పాటు చేసుకునేందుకు అదనపు ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మోటార్ల వైర్ల చోరీలపై సమగ్ర విచారణ చేపట్టాలని, చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మధిరలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం..

- ఖమ్మం నుండి వచ్చిన క్లూస్ టీం తో కలిసి ఆధారాలను స్వీకరిస్తున్న సిఐలు మధు, రమేష్



**మధిర– సీకే న్యూస్** వైరా ప్రధాన రహదారిలోని పీవీఆర్ కళ్యాణ మండపం సమీపంలో ఈరోజు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.
మృతుడి ముఖం, చేతులపై రక్తపు మరకలు ఉండటంతో మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఖమ్మం నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలను స్వీకరిస్తున్న రూరల్ సీఐ మధు, టౌన్ సీఐ రమేష్, ఎస్ఐ నవిత తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోలారి బ్రిడ్జి మరమ్మతుల పనులను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బజార్హత్నూరు..సి.కె...** బజార్ హత్నూర్ మండలంలోని కోలారి గ్రామం వద్ద గల ప్రధాన బ్రిడ్జి వర్షపు నీటితో బురదగా మారడంతో ఇబ్బందులు ఎదురుకుంటున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారిని కలిశారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్వయంగా పరిశీలించి ఇబ్బందులు పట్ల జిల్లా ఎస్పీతో మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాయినాథ్, ఉప సర్పంచ్ రియాజ్, నెరడిగొండ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదానం

- భక్తులు సమర్పించిన ఒడి బియ్యం



**ఆగస్టు (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట పట్టణ కేంద్రంలో ఆషాఢ బోనాల జాతర సంబరాల్లో భాగంగా చేగుంటలో కొలువైన శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అన్నదానంతో కళకళలాడింది. ఆదివారం బోనాల సందర్భంగా భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించిన ఒడిబియ్యాన్ని ప్రసాదంగా తయారుచేసి వేలాది మందికి వితరణ చేశారు. ఆ సువర్ణ ప్రసాదాన్ని భక్తులందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో మహా ప్రసాదంగా స్వీకరించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఎంతో ఘనంగా నిర్వహించింది. సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ దగ్గరుండి భక్తుల కోసం స్వయంగా అన్నం వండించడం విశేషం. "అన్నదానం సర్వదానాల్లో కల్లా మిన్న" అనే భావనతో, ప్రజాప్రతినిధిగా ఉంటూనే స్వయంగా వంట పనుల్లో భాగస్వామి కావడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.
?అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామం, ప్రజలంతా సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ కమిటీ చైర్మన్ ఉసికె శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు పోరండ్ల రాఘవేంద్ర శర్మ, క్యాషియర్ గడ్డమీద బాలేష్, సంద్రుగు రవి , సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వార్డ్ నెంబర్లు, సంద్రుగు శ్రీకాంత్, సతీష్, సాదుల్ల, మంచి కట్ల శ్రీనివాస్, సంద్రుగు సురేష్, మహిళలు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఇప్పుడు నీళ్లు వస్తున్నాయని వరి వేసి ఇబ్బందులు పడొద్దు

**ఎల్‌నినో ప్రభావం పెరిగే అవకాశం.. ఆరుతడి, పామాయిల్ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**
వనపర్తి జిల్లాలో ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న రెండు నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, రైతులు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆరుతడి పంటలు, పామాయిల్, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.
మంగళవారం పెద్దమందడి రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం నీరు అందుబాటులో ఉందని తొందరపడి వరి సాగు చేసి, రానున్న రోజుల్లో నీటి కొరతతో ఇబ్బందులు పడొద్దని సూచించారు.
గత ఏడాది ఆగస్టు నాటికి పెద్దమందడి మండలంలో సుమారు 100 సెం.మీ. వర్షపాతం నమోదుకాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 76 సెం.మీ. మాత్రమే నమోదైందన్నారు. గత ఏడాది 22 వేల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, అందులో 18 వేల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది వరి సాగుకు అవసరమైన స్థాయిలో నీరు అందే అవకాశం తక్కువగా ఉందని, భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.
రైతులు వేరుశెనగ, మినుములు, కూరగాయలు వంటి ఆరుతడి పంటలతో పాటు పామాయిల్ సాగు చేపట్టి ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఆరుతడి పంటలకు నాణ్యమైన, లాభదాయకమైన విత్తనాలు అందించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు.
జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ పామాయిల్ సాగుకు ప్రభుత్వం అధిక సబ్సిడీ అందిస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. వరి సాగుకు వినియోగించే నీటితో సుమారు మూడు ఎకరాల్లో పామాయిల్ సాగు చేయవచ్చని తెలిపారు. ఎకరానికి 5 నుంచి 7 టన్నుల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. కూరగాయల సాగుకు కూడా ప్రభుత్వం ఎకరానికి రూ.9,600 సబ్సిడీ అందిస్తోందని తెలిపారు.
రైతు వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో జిల్లాలో రైతులు ఆరుతడి పంటలే సాగు చేసేవారని, సాగునీటి విస్తరణతో వరి సాగుకు అలవాటు పడ్డారని తెలిపారు. వరికి మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తున్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు ఎందుకు వెళ్లాలనే అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆరుతడి పంటలకు నాణ్యమైన విత్తనాలతో పాటు బోనస్ కూడా అందించాలని కోరారు.
కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీఓ పర్బిత, సింగిల్ విండో చైర్మన్ సత్యారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సైదులు, సర్పంచ్ సూర్యగంగమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన (౦=ూ )కార్యాలయం ప్రారంభోత్సవం .. జోరుగా చేరికలు



**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి......** ఆదిలాబాద్ జిల్లా : బోథ్ నియోజకవర్గం: ఇచ్చోడ మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు గారు స్థానిక ౦=ూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించరు శ్రీ రాథోడ్ బాపురావు గారు మాట్లాడుతూ.. టీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలకు శ్రీ రాథోడ్ బాపురావు గారు పార్టీ కండువాలు కప్పి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కొత్తగా చేరిన వారితో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డీపీఓకు పీసా మొబిలైజర్ల వినతి.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి అనూషను పీసా మొబిలైజర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.
గత ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. కొన్నేళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని, తమకు కనీసం నెలకు రూ.18 వేల వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డీపీఓను కోరారు.
కార్యక్రమంలో పీసా మొబిలైజర్లు ఇస్లావత్ లాలు, వజ్జా రమణ, వీణ, రావు, పుల్లారావు, రమేష్, సబిత, ఈసం పద్మ, పార్వతి, సీహెచ్ వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..

- ప్రతి నెల ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- ఐటీడీఏ పీవో బి.రాహుల్...

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ఆగస్టు 11,** గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ సూచించారు. తల్లిదండ్రుల తర్వాత గురువులనే తల్లిదండ్రులుగా భావించే గిరిజన బాలబాలికలకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందించాలని కోరారు. జీపీఎస్ పాఠశాలల్లో చదివే విద్యార్థులను చిన్ననాటి నుంచే పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు.
భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో జీపీఎస్, ఏపీఎస్, ఏహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకు 'ఉద్దీపకం వర్క్‌బుక్--3'పై రెండు రోజుల శిక్షణను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతేడాది ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్‌బుక్--1, 2లతో విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాలు, చదువు సామర్థ్యం మెరుగుపడ్డాయని తెలిపారు. తాజాగా రూపొందించిన వర్క్‌బుక్--3లో తెలుగు, ఇంగ్లిష్, గణితంతో పాటు సాధారణ విజ్ఞానం, కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్, రోబోటిక్స్, భారతీయ సంస్కృతి, వ్యవసాయం తదితర అంశాలను చేర్చినట్లు చెప్పారు.
జిల్లాకు చెందిన ప్రముఖుల జీవిత చరిత్రలను కూడా విద్యార్థులకు పరిచయం చేసేలా పాఠ్యాంశాలను రూపొందించామని తెలిపారు. ప్రతి అధ్యాయానికి ఓఎంఆర్ షీట్ అందించామని, విద్యార్థులతో వాటిని స్వయంగా పూర్తి చేయించాలని సూచించారు. పరీక్షల సమయంలో ఉపాధ్యాయులు ఎలాంటి సహకారం అందించరాదని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ గురుకుల పోటీ పరీక్షల్లో పాల్గొని సీట్లు సాధించేలా వారి నైపుణ్యాలు, మేధాశక్తిని పెంపొందించాలని అన్నారు.
ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
జీపీఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించే ఉపాధ్యాయుల్లో ప్రతి నెల ఇద్దరిని ఎంపిక చేసి సన్మానిస్తామని పీవో తెలిపారు. ఉద్దీపకం వర్క్‌బుక్--3పై గేయం రచించిన మణుగూరు మండలం ఇప్పలసింగారం జీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు రాఘవేంద్రను అభినందించి సన్మానించారు.
కార్యక్రమంలో ఖమ్మం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఫిరంగి, భద్రాచలం డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంఓ రమేష్, ఏటీడీవోలు చంద్రమోహన్, రాధమ్మ, జేసీడీవో అలివేలుమంగతాయారు, ఉపాధ్యాయులు, పీఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ రాణించాలి.

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి: కలెక్టర్ అంకిత్.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11:**విద్యార్థులు క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, గ్రామీణ ప్రజలకు పల్లె దవాఖానల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పాల్వంచ మండలంలోని కిన్నెరసాని, యానం బైలు, రాజాపురం ప్రాంతాల్లోని కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల, యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్య, క్రీడా శిక్షణ, వసతి, భోజనం, వైద్య సేవలు, పౌష్టికాహారం, పారిశుద్ధ్య సదుపాయాలను పరిశీలించారు.

**క్రీడలకు సమాన ప్రాధాన్యత**

కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలలో తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, లైబ్రరీ, క్రీడా ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, భోజనం, విద్యా సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఏయే క్రీడల్లో శిక్షణ పొందుతున్నారో, పోటీల్లో పాల్గొంటున్నారో, క్రీడా సామగ్రి అందుబాటులో ఉందో అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి మెరుగైన శిక్షణ అందించాలని సూచించారు. విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు కృషి చేయాలని అన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులకు అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం కల్పించాలని ఆదేశించారు.

**మెనూ అమలులో నిర్లక్ష్యంపై అసంతృప్తి**

యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**పల్లె దవాఖానలో మందుల నిల్వల పరిశీలన**

యానం బైలు పల్లె దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ అందుతున్న ప్రాథమిక వైద్య సేవలు, రక్త పరీక్షలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. మందుల నిల్వలు, పంపిణీ, గడువు తేదీలను తనిఖీ చేశారు. గడువు ముగిసిన మందులు వినియోగంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

రోగుల వివరాలు, వైద్య సేవలు, రక్త నమూనాలు, మందుల నిల్వలు, పంపిణీ వివరాలను రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు.

**అంగన్వాడీలో పౌష్టికాహారంపై ఆరా**

రాజాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, హాజరు, రోజువారీ మెనూ, గుడ్ల పంపిణీ తదితర వివరాలను అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ఆహార నాణ్యత, తయారీ విధానం, పరిశుభ్రతను పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుడ్లు, ఇతర పౌష్టికాహార పదార్థాల నిల్వలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని కొనసాగించాలని ఆదేశించారు.

**క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ**

ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పాఠశాలలు, క్రీడా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. విద్య, భోజనం, పౌష్టికాహారం, వైద్యం, మందులు, వసతి వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

అధికారులు తమ పరిధిలోని సంస్థలను తరచూ సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని, లోపాలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యార్థులు, చిన్నారులు, గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు.

ఈ తనిఖీల్లో తహసీల్దార్లు ధారా ప్రసాద్, ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

### స్క్రాప్ మిషనరీ, పాత స్క్రాప్ విక్రయానికి ఉత్సాహవంతులు కొనుగోలు చేయొచ్చు: ఐటీడీఏ పీవో బి. రాహుల్.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11,**ఐటీడీఏ భద్రాచలం ఆధీనంలోని విస్తా కాంప్లెక్స్‌లో పాడైపోయిన స్క్రాప్ మిషనరీ, స్క్రాప్ విక్రయానికి అందుబాటులో ఉన్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పడమర మెట్ల వద్ద ఉన్న విస్తా కాంప్లెక్స్‌లో ఐటీడీఏకు చెందిన 13 దుకాణాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో షాప్ నంబర్ 9లో రంగురాళ్లకు సంబంధించిన సుమారు 2.50 టన్నుల పాడైపోయిన స్క్రాప్ మిషనరీ, షాప్ నంబర్ 30లో సుమారు 1.50 టన్నుల పాడైపోయిన స్క్రాప్ ఉందని పేర్కొన్నారు. మొత్తం సుమారు 4 టన్నుల స్క్రాప్ విక్రయానికి ఉందన్నారు.

ఆసక్తి ఉన్న వారు ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు విస్తా కాంప్లెక్స్‌లో హాజరై స్క్రాప్‌ను పరిశీలించి కొనుగోలు చేసుకోవాలని పీవో రాహుల్ కోరారు.

మరిన్ని వివరాల కోసం శ్రీ చలపతి -- 94415 07135 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఆసరా పెన్షన్లను సద్వినియోగ పరుచుకోవాలి.



**బజార్హత్నూర్.. సి కె న్యూస్....**గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఐ యాం లో నిర్లక్ష్యం వల్లే దాదాపు 14 లక్షల పెన్షన్లు పెండింగ్ పెట్టడం వలన. సంవత్సరాలు గడిచిపోయాయి

డిసిసి ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్...

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించేందుకు ఆసరా పెన్షన్ లు అమలు చేస్తుంది. ఈ సందర్భంగా డిసిసి ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్ మాట్లాడుతూ దాదాపు 2022 నుండి 2023 సంవత్సరం నుండి కొత్త అసరా పెన్షన్లు బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇవ్వకపోవడం వల్లనే తెలంగాణ వ్యాప్తంగా 14 లక్షల్లో పెన్షన్లు పెండింగ్లో ఉండడం వల్లనే పేద ప్రజలు పెన్షన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. ఎప్పటికప్పుడు పెన్షన్లు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. గత ప్రభుత్వాల తప్పిదాల వల్లనే పేదలకు ఆసరా పెన్షన్లు అందలేదన్నారు. దీని ద్వారా ఆర్థిక భారంతో పాటు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత,వితంతువులు, ఎంతగానో ఇబ్బందులు పడ్డారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప ఆలోచనతో ప్రతి పేద బిడ్డకి ఆసరా పెన్షన్లను ఇవ్వాలని పేద మరియు మధ్యతరగతి కుటుంబీకులు సద్వినియోగపరుచుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం పై ఆర్థిక భారం ఉన్నప్పటికిని పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత కార్యాలయాల్లో, లేదా మీ సేవలో అర్హులైన పెన్షన్ దారులు తమ అర్హత పత్రాలు సమర్పించాలని కోరుతున్నాం.ద

## తొట్టెల ఊరేగింపులో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

- బిఆర్ఎస్ పార్టీ డిష్ రాజ్ నాయకత్వంలో బోనాల ఉత్సవాలు



**ఆగస్టు (సికే న్యూస్) చేగుంట:** చేగుంట పట్టణ కేంద్రంలో శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం డిష్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని భక్తులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ?బోనాల మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, భక్తులు, ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిష్ రాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ముత్యాల సీను, రాజిరెడ్డి, పల్లె క్రాంతి కుమార్, యాదగిరి, నారాయణరెడ్డి, సత్తి, సంపత్, నగేష్, మహేష్, ల్యాబ్ రవి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉస్కె శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు పోరండ్ల రాఘవేంద్ర శర్మ, కార్యవర్గ సభ్యులు, మండల ప్రజాప్రతినిధులు, మాజీ జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, సొసైటీ ఛైర్మన్లు, యూత్ సభ్యులు, కళాబృందాలు, మీడియా మిత్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

## 28వ వార్డులో సీపీఐకి షాక్..!


- కాంగ్రెస్‌లో చేరిన అక్కినేపల్లి దేవయ్యాచారి
- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిక.. మరికొంతమంది కాంగ్రెస్‌లోకి!



**సి కె న్యూస్ ప్రతినిది**ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో సీపీఐకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన అక్కినేపల్లి దేవయ్యాచారి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ విజయానికి దేవయ్యాచారి కీలకంగా పనిచేశారు. అలాంటి వ్యక్తి సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం సీపీఐకి గట్టి ఎదురుదెబ్బగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా దేవయ్యాచారి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి నాయకత్వంలోనే ప్రాంతంతో పాటు తన 28వ వార్డు మరింత అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు 28వ వార్డులో సక్రమంగా అమలు కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దేవయ్యాచారి పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు పట్టణంలోని శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీపన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన వెంట ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, గణేశన్ సదానందం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ హక్కుల లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తి అండ

- అటవీ హక్కుల చట్టం ప్రయోజనాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి.**అటవీ హక్కుల పత్రాలు పొందిన గిరిజనులు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల సమస్యల పరిష్కారంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.

మంగళవారం ఉట్నూరులోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సీ భవనంలో దొంగచింత, బీర్సాయిపేట్ గ్రామ పంచాయతీల పరిధిలో "షెడ్యూల్డ్ తెగలు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం--2006 అమలుపై పైలట్ సామాజిక తనిఖీ -- ప్రజా వేదిక" కార్యక్రమం నిర్వహించారు. సీఏజీ, క్రిస్ప్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పలువురు గిరిజన రైతులు తమ సమస్యలు, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వ పథకాల అమలుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ హక్కుల పత్రాలు పొందిన రైతులకు పంట రుణాలు, రైతు భరోసా, వ్యవసాయ రాయితీలు, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు వాస్తవంగా అందుతున్నాయా లేదా అనే అంశాలను ఈ సామాజిక తనిఖీ ద్వారా సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.

పట్టాదారులు మరణించిన సందర్భాల్లో వారి వారసుల పేర్లకు అటవీ హక్కుల పత్రాలు బదిలీ చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. అర్హులైన వారసులు ఐటీడీఏ లేదా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పట్టా ఉన్నా లేకపోయినా అటవీ భూముల్లో సాగు చేస్తున్న అర్హులైన రైతులకు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువులు, విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా మార్కెట్‌లో తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకునేలా అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.

కోర్ ఏరియాలో ఇప్పటికే తవ్విన బోరు బావులను వినియోగంలోకి తీసుకురావడానికి సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు కల్పించే విషయంలో అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేస్తామని చెప్పారు.

వితంతువులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలతో తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద వెంటనే దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పెన్షన్ పథకాల ప్రయోజనాలు పొందాలని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్ మాట్లాడుతూ, అడవుల్లో తరతరాలుగా నివసిస్తున్న గిరిజనులు, ఉద్దేశంతోనే అటవీ హక్కుల గుర్తింపు చట్టం--2006 అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సాగు హక్కులు, నివాస హక్కులు, సామూహిక అటవీ హక్కులు, అటవీ వనరుల వినియోగ హక్కులు వంటి నాలుగు ప్రధాన హక్కులు లబ్ధిదారులకు కల్పించబడుతున్నాయని వివరించారు. చట్టం అమలు ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు నెరవేరుతున్నాయో స్వతంత్రంగా అంచనా వేయడానికే క్రిస్ప్ సోషల్ ఆడిట్ బృందం ఈ సామాజిక తనిఖీ నిర్వహిస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగాధర్, ఉట్నూర్ ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎల్‌డీఎం ఉత్పల్ కుమార్, ఏపీవోలు వసంత్ రావు, భాస్కర్, కిసాన్ గిరిజనమిత్ర కోఆర్డినేటర్ హర్ష, అటవీ, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, క్రిస్ప్, కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాంల తయారీని వేగవంతం చేయాలి: కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాదు: జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి..**ఉట్నూర్ మండలంలోని పేర్కగూడ గ్రామంలోగల ఇందిరా మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పాఠశాల విద్యార్థుల యూనిఫాంల కుట్టు ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు అందజేసే యూనిఫాంల కుట్టు పనిని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, నిర్వాహకులను ఆదేశించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇందిరా మహిళా శక్తి కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎంలు రామారావు, రామారావు, సీసీలు లక్ష్మణ్, కిషన్ రావులతో పాటు కేంద్రం నిర్వాహకురాలు జ్యోతి, ఇతర దర్జీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండా అనేది భారతదేశపు గుర్తింపు

- కొత్తూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం
- కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో తిరంగా ర్యాలీలో పాల్గొన్న అందే బాబయ్య దేపల్లె అశోక్ గౌడ్





**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 11 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మున్సిపాలిటీలో బీజేపీ అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దేశవ్యాప్తంగా జాతీయ స్ఫూర్తిని పెంపొందిస్తోందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయలని దేశభక్తిని చాటుకోవడంతో పాటు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.వికసిత భారత్ లక్ష్య సాధనకు ప్రతి పౌరుడు ఒక అంకితభావంతో పనిచేయాలని, కొత్త తరాలకు జాతీయ భావన, జాతీయ స్ఫూర్తి, స్వాతంత్ర్య వీరుల చరిత్రను పరిచయం చేయాల్సిన బాధ్యత మనందరిదేనని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్నగర్ బిజెపి ఇన్చార్జ్ అందే బాబయ్య మరియు జిల్లా కోశాధికారి అమడపురం నరసింహ గౌడ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ ,షాద్నగర్ నియోజకవర్గం కన్వీనర్ వంశీకృష్ణ ,బిజెపి కౌన్సిల్ నెంబర్ మంగలి రమేష్, బిజెపి సీనియర్ నాయకులు వేణుగోపాల్ చారి మరియు రాఘవేందర్ రెడ్డి పిట్టల శేఖర్ గౌడ్ కొత్తూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోసిగి మల్లేష్ ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి ప్రభాకర్ చారి కార్యదర్శి శివకుమార్ నాయక్,బిజెపి నాయకులు మార్వాడి అరవింద్ ,సందీప్ సింగ్,శ్రీశైలం అప్ప, పాఠశాల విద్యార్థులు మరియు ప్రైవేటు పాఠశాలలూ ,కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ,మాంటిస్సోరివిద్యార్థులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజా నాయకులు విలేజ్ ప్రెసిడెంట్లు వైస్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు

## పెంజర్ల గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

- అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి
- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- పెంజర్లలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు
- హాజరైన మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 11:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని వెంగర్ల గ్రామంలో ఎల్లమ్మ అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.కొత్తూరు మండలం పరిధిలోని పెంజర్ల లో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జగన్ మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగని,తెలంగాణ రాష్ట్ర విశిష్ట సంస్కృతికి,ఆచార సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఆయన కొనియాడారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని,గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు కుమ్మరి రమేష్,నందిగామ సుధాకర్,గ్రామ కమిటీ దేశాల రమేష్,నాయకులు దేశాల జైపాల్,గోవర్ధన్,మహిళలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# 641 జీవో ను వెంటనే రద్దు చేయాలి.

- షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- డంపింగ్ యార్డ్ వద్దు పరిశ్రమలు కావాలి
- జేఏసీ కో కన్వీనర్ ఎమ్మె సత్యనారాయణ.



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 11:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని సిద్ధపూర్ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన 641 జీవోను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా మంగళవారం జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తాసిల్దార్ ముంతాజ్ బేగం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ తో భవిష్యత్తు అంధకారం అవుతుందని, పచ్చని పంట పొలాల మధ్య చెత్త కంపును ఏర్పాటు సబబు కాదని అన్నారు. డంపింగ్ యార్డ్ తో భూగర్భ జలాలు సర్వనాశనం అయితాయని చెప్పారు. బిఆర్ఎస్ హాయంలో ఐటీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని భూ సేకరణ చేపడితే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు చేయడం సిగ్గుచేటని అన్నారు. అనంతరం డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ కో చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ... డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల కోసం ఇంటెలిజెన్స్ అధికారులు ప్రభుత్వానికి తగిన నివేదిక అందించాలని పేర్కొన్నారు. పట్నం చెత్త పల్లెల్లో వేస్తే సహించేది లేదని అన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు కలుషితమై గొలుసు గట్టు చెరువుల ద్వారా ఉస్మాన్ సాగర్ కలుషితమై నగరవాసులు రోగాల బారిన పడతారని భయంందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కావాలని అడిగితే చెంత కంపునూ తెస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకు ఊరు, వాడ, తాండాలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవీందర్ యాదవ్, రాజవరప్రసాద్, దొడ్డి శ్రీనివాస్, బొజ్జా శ్రీనివాస్ రెడ్డి, వడ్డె బాలయ్య, రజిత నాయక్, బుద్దల జంగయ్య, ఈశ్వర్ నాయక్, పెంటనోళ్ల నరసింహ, బిచ్యా నాయక్, రాజకీయ పార్టీల నాయకులు ఈట గణేష్, వంకాయల నారాయణ రెడ్డి, బాతుక దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, చింత కింది రాజేందర్ గౌడ్, మెండే కృష్ణ యాదవ్, బి సత్తయ్య, చిర్ర మధుసూదన్ రావు, లక్ష్మణ్ నాయక్,కడల శ్రీశైలం, సున్నాల గణేష్, వడ్డే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశభక్తి నీ చాటాలి,

మొలుగు నాగేందర్ రెడ్డి



**ఆగస్ట్ 11 సీ కే న్యూస్ చేగుంట ( మాసాయిపేట)**మాసాయిపేట మండలంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పై మండల కేంద్రంలో మండల ఇన్చార్జ్ వంటేరు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, మండల బీజేపీ అధ్యక్షులు మొలుగు నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మండల ఇన్చార్జ్ వంటేరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మాసాయిపేట మండలంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి భారతదేశంపై గౌరవాన్ని మరింత పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆకారం బాబు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు లింగం నాయక్, యువమోర్చా మండల అధ్యక్షులు గోగొండ విట్టల్, హకీంపేట ఉపసర్పంచ్ వెంకటేష్ చారి, శక్తి కేంద్ర ఇన్చార్జ్ రాము నాయక్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్కా యాదగిరి, సీనియర్ నాయకులు బాబు, బూత్ అధ్యక్షులు ఏశం కుమార్ యాదవ్, శ్రీనివాస్ నాయక్, రవి, అశోక్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు మహేందర్, రమేష్ నాయక్, చందు, స్వామి, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ల ఫోరం జిల్లా జనరల్ సెక్రెటరీగా ఉప్పుతల్ల మహేష్..



**నల్గొండ జిల్లా సీకే జిల్లా ప్రతినిది** ఉపసర్పంచ్ల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షుడు గాదె రాజశేఖర్ రెడ్డి ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం ఉపసర్పంచ్ ఉప్పుతల్ల మహేష్ ను ఏకగ్రీవంగా నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎంతో నమ్మకంతో జిల్లా బాధ్యతను తనాపై పెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌరవ ఉపసర్పంచ్ల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫోటో కాల్ ప్రకారం ఉపసర్పంచ్ల సమస్యలు పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## గ్రామదేవతల కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి



- మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి
- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- పెంజర్లలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు
- బోనాల్లో పాల్గొన్న కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి

**షాద్నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 11 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని పెంజర్ల గ్రామంలో గ్రామ దేవతలు ప్రజలపై దీవెనలు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలం పరిధిలోని పెంజర్ల గ్రామములో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ కొత్తూర్ ,సి ఐ నాగార్జున రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జగన్ మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగని,తెలంగాణ రాష్ట్ర విశిష్ట సంస్కృతికి,ఆచార సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఆయన కొనియాడారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని,గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు కుమ్మరి రమేష్,నందిగామ సుధాకర్ కాంగ్రెస్ పార్టీ,గ్రామ కమిటీ దేశాల రమేష్,నాయకులు దేశాల జైపాల్,గోవర్ధన్,మహిళలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్లకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి.



తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో కొత్తగా సామాజిక భద్రతా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కోరారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లు గీత కార్మికులు, నేతపనివారు తదితర అర్హులైన వారు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారులు పూర్తి చేసిన కొత్త పింఛన్ దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, వయస్సు నిర్ధారణ పత్రం, రేషన్ కార్డు లేదా వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

వితంతువులు భర్త మరణ ధృవీకరణ పత్రం, భర్త ఆధార్‌ను, ఒంటరి మహిళలు విడాకుల పత్రం లేదా తహసీల్దార్ విచారణ నివేదికను సమర్పించాలని సూచించారు. అలాగే నేతపనివారు చేనేత, జౌళి శాఖ ధృవీకరణ పత్రం, కల్లు గీత కార్మికులు ఎక్సైజ్ శాఖ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

తిరుమలాపురం గ్రామంలోని అర్హులైన ప్రజలు రేపు గ్రామపంచాయతీ కార్యాలయానికి అవసరమైన అన్ని పత్రాలతో హాజరై దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సర్పంచ్ వీరబాబు సూచించారు. అర్హులైన వారికి దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన సహాయ సహకారాలను గ్రామపంచాయతీ తరఫున అందిస్తామని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమాచారాన్ని సద్వినియోగం చేసుకుని పింఛన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కోరారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

- అవినీతి తిమింగలాల గుండెల్లో నిద్రపోతాం
- దండు వినోద్‌పై కుట్రపూరిత కేసు
- రైస్ మిల్లర్ల కోట్లాది రూపాయల దోపిడీపై రాజీలేని పోరాటం
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మాదం రజినీ కుమార్ యాదవ్




సి కె న్యూస్ ప్రతినిధి రాజన్న సిరిసిల్ల తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులపై జరుగుతున్న అక్రమ అరెస్టులు, కుట్రలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.రైతుల పక్షాన, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న తమ పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ అక్రమంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మండిపడ్డారు.

**కుట్రలు మరియు అక్రమ కేసులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఒక ప్రణాళికాబద్ధమైన కుట్రకు గురయ్యారని, ఆయనపై మోపిన డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణలు పూర్తిగా నిరాధారమని రజినీ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.పోలీసులు సివిల్ డ్రెస్సులో వచ్చి దండు వినోద్‌ను అదుపులోకి తీసుకున్నారని, ఆయనకు తెలియకుండానే ఇంట్లో డబ్బులు పెట్టి, వాటిని వారే వెతికి తీసి ఎఫ్.ఐ.ఆర్ సృష్టించారని అన్నారు. అయితే, న్యాయస్థానం ఈ కేసులో రిమాండ్ అవసరం లేదని భావించి వెంటనే బెయిల్ మంజూరు చేసిందని ఆయన తెలిపారు.

**నీలం గురువయ్య అరాచకాలు – బాధితురాలికి అండగా టీఆర్పీ**

వినోద్‌పై ఫిర్యాదు చేసిన నీలం గురువయ్య అనే వ్యక్తి ఒక మహిళను నమ్మించి, దాదాపు కోటి 50 లక్షల రూపాయలు మోసం చేశాడని,సదరు మహిళ న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తే, వేములవాడ పట్టణ ఎస్.ఐ మరియు ఇతరులు కలిసి ఆమెను బెదిరించి, అక్రమ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయించుకున్నారని రజినీ కుమార్ యాదవ్ వెల్లడించారు. ఆ మహిళకు న్యాయం చేసే క్రమంలో టీఆర్పీ పార్టీ విచారణ చేపడుతుండటంతో భయపడిన గురువయ్య, పోలీసుల సహకారంతో ఈ తప్పుడు కేసు పెట్టించారని వారు పేర్కొన్నారు.

**రైస్ మిల్లర్ల దోపిడీపై సవాల్**

సిరిసిల్ల జిల్లాలో రైస్ మిల్లర్లు, ముఖ్యంగా వి.ఆర్.ఆర్ రైస్ మిల్ వంటి వారు ప్రభుత్వానికి చెల్లించాల్సిన కోట్లాది రూపాయల సి.ఎం.ఆర్ బియ్యాన్ని ఎగ్గొడుతున్నారని టీఆర్పీ నేతలు కుండబద్దలు కొట్టారు.మీరు నిజంగా నీతిమంతులైతే ప్రభుత్వ ఏజెన్సీలతో విచారణకు సిద్ధమా? అని మిల్లర్లకు సవాల్ విసిరారు. ఒకవేళ మిల్లర్లు తప్పు చేయలేదని తేలితే బహిరంగ క్షమాపణ చెబుతామని, లేదంటే వారి ఆస్తులను జప్తు చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వానికి మరియు అధికారులకు హెచ్చరిక**

గత ప్రభుత్వ కాలంలో ఉన్న అణిచివేత ధోరణిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అధికారులు కొనసాగిస్తున్నారని, అవినీతిపరులకు కొమ్ముకాస్తున్నారని రజినీ యాదవ్ మండి పడ్డారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, భౌతికంగా దాడులు చేసినా భయపడేది లేదని, ప్రజల సొమ్మును దోచుకునే వారిపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల పక్షాన, ముఖ్యంగా రైతాంగం మరియు బాధితుల పక్షాన నిలబడి ఈ అవినీతిపై రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.**

ఈ కార్యక్రమలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్,చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ కొప్పుల వెంకటేష్,జిల్లా నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భట్టి విక్రమార్క కృషితో గ్రామీణ రహదారుల అభివృద్ధి

- రూ.6.80 కోట్లతో నిర్మిస్తున్న రేపల్లెవాడ--లక్ష్మీపురం-- పొద్దుటూరు రహదారి పనుల పరిశీలన



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం మీదుగా పొద్దుటూరు వరకు రూ.6.80 కోట్ల వ్యయంతో చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావుతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా గోపి యాదవ్ మాట్లాడుతూ.. భట్టి విక్రమార్క నాయకత్వంలో చింతకాని మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్షాలు రైతుల పేరుతో రాజకీయాలు చేస్తూ అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.నాగులవంచ గ్రామంలో అంబటి వెంకటేశ్వరరావుపై దురుద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం సరికాదన్నారు. భట్టి విక్రమార్క సారథ్యంలో చింతకాని మండలంతో పాటు నాగులవంచ గ్రామంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కీలక పాత్ర పోషిస్తున్నారని గోపి యాదవ్ తెలిపారు.ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, అడ్డంకులు సృష్టించినా భట్టి విక్రమార్క నేతృత్వంలో మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మడుపల్లి రాంప్రసాద్, రైతులు మడుపల్లి చిన్న నాగేశ్వరరావు, మడుపల్లి వెంకటేశ్వర్లు, బొర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ బాధితులకు న్యాయం చేయండి..!

**కోర్టు పరిధిలో ఉన్న సివిల్ వివాదాల్లో స్థానిక పోలీసులు జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలి.!**

**పేద కాలనీ నివాసితులకు పూర్తి రక్షణ కల్పించాలి.!**

**పేదల ఇళ్లను లాక్కుంటే ఊరుకునేది లేదు... హైదరాబాద్ సీపీకి టీఆర్పీ నేతల ఫిర్యాదు.!**



సి కె న్యూస్ ప్రతినిధి
రాజేంద్రనగర్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ నివాసితుల సమస్యలపై టీఆర్పీ చీఫ్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు మంగళవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నరసయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలసి సీపీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.
రాజేంద్రనగర్ బుద్వేల్ గ్రామం సర్వే నంబర్ 312 లోని హనుమాన్ నగర్ కాలనీలో నివసిస్తున్న పేద రోజువారీ కూలీలను ప్రైవేట్ బిల్డర్లు, దెవలపర్లు బెదిరింపులకు గురిచేస్తూ, ఇళ్ల నుంచి బలవంతంగా ఖాళీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి బాధితులు తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన మల్లన్న పేదలకు అండగా నిలబడాలని, ఉన్నతాధికారులను కలిసి న్యాయం జరిగేలా చూడాలని పార్టీ నాయకులను ఆదేశించారు.
ఈ వివాదానికి సంబంధించిన సివిల్ కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని, హైకోర్టు ఆదేశాల ప్రకారం పోలీసులు సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకోకూడదని నాయకులు సీపీ దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ స్థానిక పోలీసులు బిల్డర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, దీనిపై శాఖాపరమైన విచారణ జరిపి, అనధికారిక పోలీసు రక్షణను నిలిపివేయాలని కోరారు. హనుమాన్ నగర్ కాలనీ నివాసితులకు తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, వెంకటేష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి- జూలకంటి రంగన్న

- కాళేశ్వరం నీటిని ఉపయోగించుకోవాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి.




నల్గొండ జిల్లా సీకే జిల్లా ప్రతినిధి వర్షాభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఖరీఫ్ సాగుపై అఖిల పక్ష సమావేశం జరిపి చర్చించి రైతాంగాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులపై ఈనెల 13వ తేదీన జరిగే కృష్ణ నది మేనేజ్మెంట్ బోర్డులో వివరించాలని ఆయన కోరారు. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావం వల్ల ఆల్మట్టి ప్రాజెక్టులోకి నీరు చేరి 129 టీఎంసీల సామర్థ్యాన్ని గాను 124 టీఎంసీల నీరు వచ్చి చేరిందని అక్కడి నుండి 90 వేల క్యూసెక్కుల నీటిని దిగువ నున్న నారాయణపూర్ ప్రాజెక్టుకు వదులుతున్నారని తెలిపారు. 37 టీఎంసీల సామర్థ్యం కలిగిన నారాయణపూర్ నిండిందని అక్కడినుండి 9:30 టిఎంసిల సామర్థ్యం గల జూరాలకు 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారని చెప్పారు. జూరాల ప్రాజెక్టు నుండి 23 వేల క్యూసెక్కుల నీటిని 217 టీఎంసీల సామర్థ్యం కలిగిన శ్రీశైలం ప్రాజెక్టుకు 23 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని శ్రీశైలం లో 182 టీఎంసీలు నీరు చేరిందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జునసాగర్ కు 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు ద్వారా 30 వేల క్యూసెక్కుల నీటిని రాయలసీమకు పంపుతున్నారని తెలిపారు. డ్యాములన్ని నిండిన తర్వాతనే సాగరకు నీటిని విడుదల చేస్తామండటం అన్యాయమని అన్నా రు. తెలంగాణ ప్రభుత్వం వర్షాల కోసం నీటి యజ్ఞం చేయడం కంటే రావాల్సిన నీటి కోసం పోరాటం చేయటం సరి అయిందని వారు తెలిపారు. ఉన్న నీటిని కాలువలకు వదలడం వల్ల బోర్లు బావులకు భూగర్భ జలాలు పెరుగుతాయని దాంతో మెట్ట పంటలకు ఉపయోగపడుతుందని తెలిపారు. మిర్యాలగూడ ప్రాంతంలో వందలాది రైస్ మిల్లు ఉన్నాయని మిల్లు నడవకపోతే అందులో పనిచేసే వేలాది మంది కార్మికులు ఉపాధిని కోల్పోవడం మే కాక బియ్యం ధరలు కూడా పెరుగుతాయని వారు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి పరశురాములు పట్టణ కమిటీ కార్యదర్శి భావండ్ల పాండు పాల్గొన్నారు

## ఫుట్‌పాత్ షాపుల నిర్వహణపై పరిశీలన -- నిబంధనలు పాటించాలి

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల గద్వాల పట్టణంలో ఫుట్‌పాత్ షాపుల నిర్వహణపై మున్సిపల్ చైర్‌పర్సను తుమ్మల జయలక్ష్మి భర్త తుమ్మల నర్సింహులు యాదవ్ వ్యాపారులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ ద్వారా కేటాయించిన ఫుట్‌పాత్ షాపులను కేటాయింపు పొందిన వ్యక్తులు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ఇతరులకు షాపులను కిరాయికి ఇవ్వడం, బదిలీ చేయడం లేదా నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.
ఎవరైనా కేటాయించిన షాపులను ఇతరులకు కిరాయికి ఇచ్చినట్లు లేదా మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించినట్లయితే, సంబంధిత షాప్ కేటాయింపును రద్దు చేయడంతో పాటు, బాధ్యులపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఫుట్‌పాత్ వ్యాపారులు మున్సిపల్ నిబంధనలను పాటిస్తూ, తమకు కేటాయించిన షాపులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి) సమావేశం...



మల్దకల్ ఆగస్టు 11 : జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలోని బాలల హక్కుల రక్షణే ధ్యేయంగా విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి) సమావేశాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గజ్జి రాముడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధికారులు,కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టడంపై కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.
బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చదువుకోవాల్సిన వయసులో పిల్లలను పనులకు పంపకుండా, బడి మానేసిన (డ్రాపౌట్) పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని తీర్మానించారు.
పౌష్టికాహార పంపిణీ.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు మరియు చిన్న పిల్లలకు లభించే పోషకాహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని నిర్ణయించారు.
సర్పంచ్ గజ్జి రాముడు మాట్లాడుతూ,పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామస్తులు, ఉపాధ్యాయులు మరియు అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శ్రీ గజ్జి రాముడు (గ్రామ సర్పంచ్ ఠ విసిపిసి సభ్యులు
స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు
పంచాయతీ కార్యదర్శి ప్రభావతి విద్యార్థులకు పలక బలపాలను అందజేశారు
అంగన్‌వాడీ సూపర్వైజర్, అంగన్‌వాడీ టీచర్లు ఏఎన్ఎం,ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తిరుపతి వేదికపై మిర్యాలగూడ కళాకారుల 'రావణ' ఘన ప్రదర్శన..



నల్గొండ జిల్లా సీకే జిల్లా ప్రతినిధి స్థానిక మహతి కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ వేంకటేశ్వర నాట్యకళా పరిషత్తు 72వ వార్షిక జాతీయ స్థాయిపౌరాణిక నాటక పోటీల్లో భాగంగా ఈనెల 3 నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం కళాకారులు ప్రదర్శించిన 'రావణ' పద్య నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నేడు జరిగిన నాటక ప్రదర్శనల్లో కళాకారులు తమ అద్భుతమైన పద్య పఠనం, హావభావాలు మరియు సంభాషణలతో మహతి కళాక్షేత్రాన్ని పద్య నాటక సౌరభాలతో ముంచెత్తారు. రావణాసురుడి పాత్రలో నటులు చూపిన గాంభీర్యం, ఆహార్యం సభలోని నాటక ప్రియులను, పండితులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రాచీన పద్య నాటక వైభవాన్ని ప్రతిబింబిస్తూ కళాకారులు ఆలపించిన పద్యాలు ఆహూతుల నుంచి ఈలలు, చప్పట్లతో ప్రశంసలు అందుకున్నాయి. పౌరాణిక వాతావరణాన్ని తలపించేలా తీర్చిదిద్దిన రంగస్థలాలంకరణ, నేపథ్య సంగీతం నాటకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం నటీనటులు తమ అనుభవజ్ఞతను చాటుకుంటూ ప్రతి పాత్రకూ ప్రాణప్రతిష్ఠ చేశారు.ప్రదర్శన అనంతరం పరిషత్తు నిర్వాహకులు మిర్యాలగూడ కళాకారులను దుశ్శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాట్యకళా పరిషత్తు ప్రతినిధులు, ప్రముఖ రంగస్థల నటులు, బాలల పౌరాణిక నాటికల విభాగానికి చెందిన కళాకారులు మరియు పెద్ద సంఖ్యలో నాటక ప్రేమికులు,పద్య నాటకంలో పాల్గొన్న కళాకారులు.తడకమళ్ళ రామచంద్ర రావు, పుల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మ, భుజంగ రావు, కంబాల శ్రీనివాస్,,రోశయ్యచౌదరి, సురభి వెంగమాంబ, రమలక్ష్మీ, హారిక ఎల్లయ్య, సత్యం, ముస్తఫా, శివా, గుండు వెంకటేశ్వర్లు, దుర్గి శ్రీనివాస్ , రామావతారం, లక్ష్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గం నుండి టీఆర్పీలోకి చేరికలు

**కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిక**



సి కె న్యూస్ ప్రతినిది హైదరాబాద్: పరిగి నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, వికారాబాద్ జిల్లా పరిగి ఇంచార్జి అధ్యక్షులు గౌస్ పాషా ఆధ్వర్యంలో చేరికలు.
ఈ సందర్భంగా టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.
కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చాకలి శ్రీనివాస్,డి. అంజలయ్య ,హాసన్ అలీ,కె. మహేష్, దీపక్, ఈటె కురుమయ్య తదితరులు టీఆర్పీలో చేరారు.
అనంతరం పార్టీలో చేరిన డి. అంజలయ్యను పరిగి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, హాసన్ అలీని పరిగి నియోజకవర్గ మైనారిటీ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గంలో టీఆర్పీని బలోపేతం చేసి, బీసీలు, మైనారిటీల రాజ్యాధికారం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు పిలుపునిచ్చారు.

## తిరుమలాపురంలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు.

- డ్రైనేజీ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లింపు.. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువలు, మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, చెత్తాచెదారం పేరుకుపోయే ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.
గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, క్రిమికీటకాలు పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని సూచించారు.
అలాగే ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తను నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలని, దోమల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ తరఫున పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.
పరిశుభ్రమైన తిరుమలాపురం.. ఆరోగ్యకరమైన తిరుమలాపురం" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ గ్రామ పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఉమారాణి, గోగుల నరసింహారావు, మడిపల్లి రామకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దివంగత తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి.

- శ్రీ మత్స్యగిరి గుట్ట దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ సమక్షంలో.
- తుమ్మల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో.
- తుమ్మల నరసయ్య సేవాసమితి కమిటీ సభ్యుల మేరకు.







సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 11. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న నర్సాయిగూడెం గ్రామంలో, దివంగత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామమైన నరసయ్య గూడెం, ఆరుర్ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ రెండు గ్రామాలలో ఉన్న తుమ్మల నరసయ్య విగ్రహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ మాట్లాడుతూ తుమ్మల నరసయ్య సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసి చివరి ప్రాణం పోయే వరకు కూడాకాంగ్రెస్ పార్టీ జెండాను వదలలేదని వారన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరిచిపోలేనివని ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఆయన బ్రతికున్నంత కాలం నిరంతరం ప్రజల మధ్యనే ఉండి పార్టీకి నిస్వార్థంగా సేవలందించాడని ఆయన చేసిన సేవలు ఏనాడు కూడా చెదిరిపోనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వలిగొండ సింగల్ విండో చైర్మన్ గరిసె రవి మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ వలిగొండ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములునాయకులు చిట్టెడి జనార్దన్ రెడ్డి గంగాపురం సతీష్ కాసుల వెంకన్న గౌడ్ గుండు దానయ్య వలిగొండ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగారెడ్డి ఐటి పాముల రవీంద్ర బాల శంకర్ మచ్చ గిరి గుట్ట డైరెక్టర్లు రాధారపు రమేష్ కూర వెంకన్న జినుకల దానయ్య బండారు నరసింహారెడ్డి కసిర బోయిన లింగయ్య చెముడాల అనిత నర్సింగ్ ఇన్నయ్య పసాలా జ్యోతి విజయ్ ఆనంద్ సిపిఎం మండల నాయకులు జిల్లా నాయకులు. సిపిఐ మండల నాయకులు జిల్లా నాయకులు, తుమ్మల నరసయ్య కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామికి తుమ్మల నరసయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినారు .

## చిన్న మండవ గ్రామంలో దోమలు నివారణ చర్య



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం చిన్న మండవ గ్రామ సర్పంచ్ పర్స రామచంద్రరావు ఆధ్వర్యంలో రాత్రి చిన్న మండవ గ్రామంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు దోమ వలన వర్షాకాలం సీజన్లో వచ్చే మలేరియా టైఫాయిడ్ వంటి విషపూరితమైన జ్వరాలు జబ్బుల బారిన పడకుండా ఉండటం కోసం గ్రామంలో ఉన్న పుర వీధుల్లో గ్రామపంచాయతీ సిబ్బందితో దోమల నివారణ మందును యంత్రము తో ఫ్యాగింగ్ చేపిస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ గ్రామ ఉపసర్పంచ్ తంగిరాల మాధవి గ్రామ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి.. రూ.90 వేల నగదు స్వాధీనం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని : నాగులవంచ గ్రామ శివారులోని మామిడి తోటలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న స్థావరంపై చింతకాని పోలీసులు మంగళవారం దాడి నిర్వహించారు. ఎస్ఐ జి. నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారయ్యాడు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మామిడి తోట వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టగా దుగ్యాల బసవయ్య, మేడ లాలయ్య, రాగ ఉపేందర్, పడిశాల నవీన్ అనే నలుగురు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి 52 పేక ముక్కలతో పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. పోలీసులు దాడి చేయడంతో పడిశాల నవీన్ అక్కడి నుంచి పరారయ్యాడు.
మిగిలిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా పేకాట ఆడుతున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి రూ. 90,110 నగదు, 52 పేక ముక్కలు, రెండు మోటార్ సైకిళ్లు, ఒక ఆక్టివా స్కూటర్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేకాటపై దాడిలో చురుకుగా పాల్గొన్న ఎస్ఐ జి. నరేష్, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుళ్లు బషిరుద్దీన్, వెంకటేశ్వరరావు, డ్రైవర్ సురేష్‌లను వైరా సీఐ వై.వి. ప్రసాద్, వైరా ఏసీపీ ఎస్.ఎస్. పాణి అభినందించారు.

## డీకే సత్యారెడ్డి కాలనీలో గోశాల ఏర్పాటుకు స్థల పరిశీలన



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల గద్వాల పట్టణంలోని కృష్ణ రోడ్ సమీపంలోని డీకే సత్యారెడ్డి కాలనీలో గోశాల ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఈరోజు పరిశీలించడం జరిగింది.
గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అలాగే మున్సిపల్ లిచైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి భర్త తుమ్మల నరసింహులు యాదవ్ సూచనల మేరకు సంబంధిత స్థలాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్ మాట్లాడుతూ...
గద్వాల పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు, రహదారులు, వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఆవుల కారణంగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారులపై ఆవులు ఉండటం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు కూడా అవకాశం ఉందన్నారు.
ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేకంగా గోశాలను ఏర్పాటు చేసి, పట్టణంలోని వీధుల్లో తిరుగుతున్న ఆవులను అక్కడికి తరలించి వాటికి సురక్షితమైన వసతి, ఆహారం, నీటి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో స్థల పరిశీలన చేపట్టినట్లు తెలిపారు.
గోశాల ఏర్పాటుతో ఒకవైపు పట్టణ ప్రజలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు, మరోవైపు ఆవులకు సురక్షితమైన వాతావరణం కల్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు.
గోశాల పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే లక్ష్యంగా గద్వాల పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## పాము కాటుకు రైతు మృతి..



మహబూబాబాద్ జిల్లా సికె న్యూస్ (పతినిధి:దుర్గం మురళి మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో మర్రిగూడెం గ్రామంలోని పుల్సంవారి గుంపుకు చెందిన ఈసం సూర్యనారాయణ పొలంలో యూరియా చల్లుతుండగా పాము కాటుకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు కోమట్లగూడెం ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో నర్సంపేటకు తరలిస్తుండగా.. మార్గమధ్యంలోనే సూర్యనారాయణ మృతి చెందారు.

## జీసీసీ ప్రభుత్వ భూమిని కాపాడాలి...



- జీసీసీ అధికారుల అసమర్థతతోనే భూమి పరిరక్షణలో జాప్యం...
- ఐటీడీఏ పీఓకు పీడీఎస్‌యూ వినతి...
- ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం పరిధిలో ప్రభుత్వ భూమికి స్టే వర్తిస్తుందా? : శివప్రశాంత్...

సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 11, భద్రాచలం పట్టణంలోని గిరిజన మార్ట్ సమీపంలో జీసీసీకి చెందిన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పీడీఎస్‌యూ నాయకుడు మునిగేలా శివప్రశాంత్ ఆరోపించారు. ప్రభుత్వ భూమిని తక్షణమే పరిరక్షించి, అక్రమ నిర్మాణాలను తొలగించి సంబంధిత శాఖకు అప్పగించాలని కోరుతూ మంగళవారం ఐటీడీఏ పీఓ బి.రాహుల్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా శివప్రశాంత్ మాట్లాడుతూ.. 1965లో భద్రాచలంలో గిరిజనుల అభివృద్ధి కోసం గిరిజన సొసైటీని ఏర్పాటు చేసి, అప్పట్లో 4.50 ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. కాలక్రమంలో ఆ భూమి 2.83 ఎకరాలకు తగ్గిందని పేర్కొన్నారు. 2009లో అప్పటి ఐటీడీఏ పీఓ, భద్రాచలం తహసీల్దార్ భవాని ఆధ్వర్యంలో భూమిని గుర్తించినట్లు తెలిపారు.
ఈ భూమి సమస్య అనేక సందర్భాల్లో తెరపైకి వచ్చినప్పటికీ పరిష్కారం కాకుండా కొందరు ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ శాఖకు చెందిన భూమిని ఆక్రమించుకున్న వారికి కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శించారు.
1/70 చట్టం వర్తించే ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూమికి స్టే ఎలా వర్తిస్తుంది? అని ప్రశ్నించారు. మూడో వ్యక్తికి స్టే లభిస్తే, భూమికి సంబంధించి ఇప్పటివరకు ఉన్న పత్రాలు, హక్కుల వివరాలను తహసీల్దార్ ఎందుకు వెల్లడించడం లేదని ప్రశ్నించారు.
ఇప్పటికే సర్వే ద్వారా గుర్తించిన 2.83 ఎకరాల భూమిని కాపాడటంతో పాటు అక్కడ నిర్మించిన అక్రమ భవనాన్ని తొలగించి జీసీసీ అధికారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందజేయగా, సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని పీఓ హామీ ఇచ్చారని తెలిపారు. ఆక్రమణకు గురైన భూమిని త్వరలో స్వాధీనం చేసుకుంటామని పీఓ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.
ఈ విషయంపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్, జీసీసీ జిల్లా అధికారులకు ఈ -మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు శివప్రశాంత్ తెలిపారు. ప్రభుత్వ శాఖకు చెందిన భూమిని ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి, ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించాలని కోరారు.
భూమికి సంబంధించిన పూర్తి పత్రాలను ప్రభుత్వ అధికారులను మాత్రమే అడుగుతున్నారని, ఆక్రమణదారుల నుంచి ఎందుకు వివరాలు సేకరించడం లేదని ప్రశ్నించారు. ఐటీడీఏ పీఓ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర విచారణ చేపట్టి, భూమిని సంబంధిత శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## కుక్కల సమస్యపై స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల
వార్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 28 వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి మరియు తుమ్మల నరసింహ యాదవ్ కు సమస్యను తెలియజేశారు.
కౌన్సిలర్ చంద్రశేఖర్ ఫిర్యాదుపై చైర్‌పర్సన్ జయలక్ష్మి వెంటనే స్పందించి, సంబంధిత మున్సిపల్ సిబ్బందిని వార్డులోకి పంపించారు. సిబ్బంది కుక్కలను పట్టుకుని, వాటికి



కుటుంబ నియంత్రణ (స్టెరిలైజేషన్) ఆపరేషన్లు చేయించి, అనంతరం తిరిగి అదే ప్రాంతంలో వదిలివేస్తామని చైర్‌పర్సన్ తెలిపారు.
ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న కౌన్సిలర్ చంద్రశేఖర్ కి, వెంటనే స్పందించిన చైర్‌పర్సన్ జయలక్ష్మి కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# టేక్మాల్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి..**
**రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా..**
**మెదక్ జిల్లాలో ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్..**

సి కే న్యూస్ మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పోలీస్‌స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు రాత్రి గస్తీ, వాహన తనిఖీలు, నాకాబందీలను పటిష్ఠంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. వారి కదలికలు, ప్రస్తుత కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల పునరావృతాన్ని అరికట్టేందుకు బీట్ పోలీసింగ్‌ను మరింత పటిష్ఠం చేయాలని తెలిపారు.
మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా గ్రామాలు, విద్యాసంస్థల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని,



ఇఇఇ.ఎఎవతీఇతీఅఎవ.స్త్రశీజ.ఱఅలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.
నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ప్రతి ఫిర్యాదును సక్రమంగా నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు.
అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తూ పోలీస్‌శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.
ఎస్పీ వెంట సీఐలు రేణుకరెడ్డి, సందీప్‌రెడ్డి, ఎస్ఐ అరవింద్ ఉన్నారు.